

మెడికవర్ సిబ్బందికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కాకినాడ

ఉభయ గోదావరి జిల్లాల్లోనే మొట్టమొదటి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చేసి క్యాన్సర్ రోగి ప్రాణాలను కాపాడిన కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బందిని కలెక్టర్ కృతికా శుక్లా అభినందించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోనే మొట్ట మొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్స్‌లో డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించారు. దీంతో గురువారం డాక్టర్ మురళీధర్, సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బందిని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అభినందించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఏ ఖర్చు లేకుండా పూర్తిగా ఈ చికిత్సను ఉచితంగా అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రాధాకష్ణ పాల్గొన్నారు.

ఉడుకుతున్న బియ్యం ధరలు

- క్వింటాల్ రూ.1300
- కృత్రిమ కొరతతో భారీగా పెంపు
- మిల్లర్లు, బ్లాక్ మార్కెటీర్ల మాయ


తనిఖీలు చేస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బియ్యం రేటు వింటేనే బాబోయ్... అనే పరిస్థితి బియ్యం ధర పెరిగి పోయింది. పదులు కాదు, వందలు కాదు ఏకంగా వేలల్లో ధరలు పెరగడంతో ప్రజలు హాహాకారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇదే పరిస్థితి ఇంకొంతకాలం కొనసాగితే బియ్యం కొనలేక పేద, మధ్యతరగతి ప్రజలు పస్తులతో కాలం గడపాల్సిన దుస్థితి వచ్చినా రావచ్చు.

నెలరోజుల కిందటి వరకూ బియ్యం ధర సగటున కిలోకు రూ.10 ఉన్నది అది రూ.50 మార్కును దాటిపోయింది. ప్రస్తుతం మార్కెట్లో మూడు రకాల బియ్యం అందుబాటులో ఉన్నాయి. బిపిటి సన్నబియ్యం క్వింటాలుకు 100 పెరిగి రూ.4,200 నుంచి రూ.15కు చేరింది. పల్నాటి జిల్లా గుంటూరులో పండే నాణ్యమైన సన్నబియ్యం రకం రూ.వెయ్యి పెరిగి రూ.4200 నుంచి రూ.5200కు చేరుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే హెచ్ఎంటి స్టీమ్ బియ్యం ధర రూ.14 పెరిగి రూ.4,230 నుంచి రూ.5000 వరకూ వెళ్లింది. మరో రెండు, మూడు రోజుల్లో క్వింటాలుకు రూ.2 నుంచి 4 వందల వరకూ ధరలు పెరుగుతుందని మిల్లర్లు చెబుతున్నారు. 25 కిలోల బస్తారు సగటున రూ.200 నుంచి రూ.775 మేర భారం పడుతోంది.

కృత్రిమ కొరతతో మరింత దోపిడీ

ఏరోజుకారోజు బియ్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం మాఫియా, మిల్లర్లు చెలరేగిపోతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలను దోచేస్తున్నారు. డిమాండ్ కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడం ద్వారా కృత్రిమ కొరతను చూపిస్తున్నారు. భవిష్యత్తులో మరింత ధర పెరిగే వీలు ఉం చిన్న వదంతులను వ్యాపింపజేయడం ద్వారా డిమాండ్‌ను మరింత పెంచుతున్నారు. ఇప్పటికి 25 శాతం ధరలు పెంచిన బియ్యం వ్యాపారులు, మిల్లర్లు బియ్యం సరిపడా లేదని భ్రమింపజేసేందుకు కొత్త మార్గాలను అనుసరిస్తున్నారు. బియ్యం హోల్‌సేలర్లు కొత్త విధానాన్ని ముందుకు తెచ్చారు. ఇతర రాష్ట్రాలకు బారీ ఎత్తున ఎగుమతులు అవుతున్నాయని, బియ్యం లభ్యత తగ్గిందని ప్రచారం చేస్తూ మరింత ఆందోళనకు గురిచేస్తున్నారు. ఈ భయాందోళనలతో ఇష్టారాజ్యంగా ధరలు పెంచేస్తున్నారని రిటైల్ వ్యాపారులు చెబుతున్నారు.

కాకినాడ జిల్లాకు నెల్లూరు, ఉభయ గోదావరి తెలంగాణ, బీహార్, యుపి తదితర రాష్ట్రాల నుంచి బియ్యం దిగుమతి జరుగుతోంది. దిగుమతుల్లో సింహభాగం ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే హెచ్ఎంటి బియ్యం వాటానే అధికం. రెండు తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలకు వరి పంట దెబ్బతినడంతో దిగుబడి తగ్గి బియ్యం ధరలు పెరిగాయని మిల్లర్లు చెబుతున్నారు. కానీ అధిక మొత్తంలో ఎగుమతయ్యే ఉత్తరాది రాష్ట్రాల బియ్యం ధర అంతకు మించి పెరగడమే ఇక్కడ ఆందోళన కలిగించే విషయం. రాగా తెలంగాణలో ఉన్న ఇథనాల్ పరిశ్రమలకు బియ్యాన్ని భారీగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణ బియ్యం విక్రయం కంటే అధికాదాయం వస్తుండడంతో మిల్లర్లు కూడా ముందుగానే ధాన్యం కొను గోలు చేసి అటు తరలిస్తున్నారన్న ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే రోజుల్లో బియ్యం ధర ఎంత పెరుగుతుందో ఊహించడం కూడా కష్టం కావచ్చేమో!

పట్టించుకోని ప్రభుత్వం

ధరల పెంపు వరకు దాదాపు ఆరు, ఏడు నెలల క్రితమే ప్రారంభమైనట్టు తెలుస్తోంది. రైతులు పండించిన ధాన్యానికి నిర్ణయించిన మద్దతు ధర కంటే రూ.100 నుంచి రూ.200 అదనంగా ఇచ్చి మిల్లర్లు, ధాన్యం సిండికేట్లు ముందుగానే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. స్వయంగా కొందరు అధికారపార్టీ చోటా నేతలు, వారి అనుయాయుల ముందుగానే ధాన్యం కొని తమ చేతుల్లో పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుతున్నారని రైతులు చెబుతున్నారు. ఇథనాల్ పరిశ్రమల కారణంగా ధాన్యం డిమాండ్ పెరుగుతుందన్న ఉద్దేశంతో అధికారపార్టీ నేతలు ఆరు నెలం క్రితమే పథకం ప్రకారం ఆధిక ధరలు చెల్లించి ధాన్యం కొనుగోలు చేశారని సమాచారం. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోక పోవడం ఆ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ధరలు ఇంతలా పెరిగినా ప్రజలు దోపిడీకి గురవుతున్నా బియ్యం మాఫియా, మిల్లర్లు బ్లాక్ మార్కెట్‌దారులపై ప్రభుత్వం కనీసపాటి చర్యలు కూడా తీసుకోలేదు. అక్రమార్కులు చెరలో ఉన్న బియ్యాన్ని ఒక్క కిలో కూడా బయటికి తీసుకురాలేదు. ఎంతో ఆర్భాటంగా ధరల స్థిరీకరణ కోసం రూ.వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పిన ప్రభుత్వం ధరను స్థిరీకరించడానికి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ధరల మోతతో ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సారించలేదు. అధికారులు కదలలేదు. దీంతో పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే పరిస్థితి కనిపిస్తోంది. రైతు బజార్లో సబ్సిడీపై ప్రభుత్వం బియ్యాన్ని అమ్ముతున్నా అవి ఎప్పుడు అమ్ముతున్నారో ప్రజలకు కూడా తెలియని పరిస్థితి నెలకొంది.

టాక్సుల తప్పించుకునేందుకు కొత్త ఎత్తుగడ

మధ్యతరగతి సామాన్య కుటుంబాలను మోసం చేస్తూ బియ్యం అమ్మే యాజమాన్యాలు 25 కేజీల బస్తాలు మాని, 26, 27 కేజీలుగా బస్తాలను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. అయితే ప్రభుత్వం తనిఖీల్లో మాత్రం 25 కేజీలే చూపిస్తుండడం పట్ల యాజమాన్యాలు అడ్డగోలు పరిస్థితి తేటతెల్లమైంది. ప్రస్తుత కాలంలో 25 కేజీల బస్తాలు అమ్మకం చేపడితే ట్యాక్స్ కట్టాల్సిన ఉద్దేశంతో రీటైల్ వ్యాపారం నుంచి హోల్‌సేల్ వ్యాపారానికి మారేలా 26, 27 బస్తాల మార్కెట్లో విడుదల చేస్తున్నారు. దీంతో సామాన్య మధ్య తరగతి వారిని యాజమాన్యాలు మోసం చేస్తున్నారు. వీటిపై మరిన్ని దాడులు నిర్వహిస్తే యాజమాన్యాలు మెట్టు దిగే పరిస్థితి ఉంటుంది.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలు తగ్గించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజలపై పెద్ద ఎత్తున మోపుతున్న విద్యుత్ ఛార్జీల భారాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవన్‌లో కె.సత్తిరాజు అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు వినియోగించిన విద్యుత్‌పై ఛార్జీల కంటే, ఇడి ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు, ఎఫ్ పిపిసిఎ 2 ఛార్జీల పేరుతో భారాలు వేస్తున్నారని విమర్శించారు. కేంద్ర విద్యుత్ సవరణ చట్టం ప్రకారం మోడీ ప్రభుత్వ షరతులకు లోబడి స్మార్ట్ మీటర్లు తెస్తున్నారని, అందుకయ్యే ఖర్చు కూడా వినియోగదారులపై వేయడానికి రంగం సిద్ధం చేసారని తెలిపారు. మొబైల్ వలే ఇకనుంచి విద్యుత్ మీటర్ కూడా ముందుగానే రీఛార్జ్ చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రజల అవసరాన్ని అవకాశంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం భారాలు వేయడం చాలా దారుణమన్నారు. సంక్షేమం గురించి గొప్పలు చెబుతున్న పాలకులు ప్రజలపై వివిధ రూపాల్లో భారాలు ఎందుకు వేస్తున్నారో చెప్పాలన్నారు. విద్యుత్ ఛార్జీల భారాలకు నిరసనగా వామపక్షాలు చేపడుతున్న ఉద్యమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని ఎవి నాగేశ్వరరావు కోరారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా సీనియర్ నేత దువ్వా శేషబాబ్జి మాట్లాడుతూ అధికార ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల హడావుడి ప్రారంభించారని, ఈ నేపథ్యంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం నగర కమిటీ ఏర్పాటు

సిపిఎం కాకినాడ నగర నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సిపిఎం నగర కన్వీనర్‌గా పలివెల వీరబాబు, సభ్యులుగా కె.సత్తిరాజు, మలకా వెంకట రమణ, డి.ప్రసాద్, కె.సత్తిబాబు, కె.నాగజ్యోతి, వేణు తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో రాజా, సత్యనారాయణ రాజు, వెంకట్రావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మున్సిపల్, నగర పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర పిలుపులో భాగంగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద శానిటేషన్ వర్కర్లు నిరసన తెలిపారు. మహిళా కార్మికులు విధులు బహిష్కరించి ఈ నిరసనలో పాల్గొన్నారు. శుక్రవారం పురుష కార్మికులు నిరసనలో పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి ఒ.నందీశ్వర రావు హాజరై మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలాపు ఏసమ్మ, బి.సత్యవతి, దివ్యవాణి, పోలమ్మ, ఎం.లక్ష్మి, రాములమ్మ, బంగారు లావమ్మ, సిహెచ్‌వి.రమణ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న నగర పంచాయతీ కార్మికులు

26న విద్యుత్ రంగ కార్మికుల చలో విజయవాడ

ప్రజాశక్తి-కాకినాడ

విద్యుత్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల, కార్మికుల హక్కుల సాధన కోసం వారి సమస్యలను పరిష్కరించాలని, ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన స్థానిక కుళాయి చెరువు వద్ద డిఇ కార్యాలయంలో డిఇ జి.ప్రసాద్‌కు వినపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు సాక శ్రీనివాస శేఖర్ మాట్లాడుతూ అనేక చారిత్రక ఉద్యమాలను నిర్వహించి, అనేక విజయాలు సాధించిన నేపథ్యంలో అన్ని సంఘాలూ కలిపి విజయవాడ దాసరి భవన్‌లో విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీగా ఏర్పడ్డాయన్నారు. ఈ స్ట్రగుల్ ఆధ్వర్యంలో ఈనెల 26న విజయవాడలో సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సులో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అందుకు అన్ని యూనియన్ లో ఉన్న విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు విజయవాడకు తరలి రావాలని శ్రీనివాస్ శేఖర్ పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడారు. విద్యుత్తు రంగంలో వేతనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోడి సత్తిబాబు, దుర్గాడ రాజు, శంకర్రావు, వెంకన్న బాబు, గణేష్, రవిశంకర్, శివరామకష్ణ, రాజు, శేఖర్, ఖాన్, బుజ్జి బాబు, రామకృష్ణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని, సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియ, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, ఫీవర్ సర్వే వివరాలు, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ కార్యకలాపాలు, ఎంఎస్ఎంఇ రిజిస్ట్రేషన్ల, రీ సర్వే, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ, ప్రభుత్వ శాశ్వత భవనాలు, వ్యవసాయ శాఖకు సంబంధించి పిఎం కిసాన్ కెవైసి, సిసిఆర్‌సి కార్డులు పంపిణీ, జగనన్న పాలవెల్లువ, హౌసింగ్, జగనన్నకు చెబుదాం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సిఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశమైన సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులకు రక్తహీనత నివారణకు అమలు చేస్తున్న పథకాలు సమర్థవంతంగా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు కల్పిసున్న ప్రయోజనాలు పోందేలా అర్హత ఉన్న కౌలు రైతులందరికీ రుణాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న యాజమాన్యం

ఎంఆర్ విద్యార్థినికి స్కాలర్‌షిప్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో బిఎస్‌సి విద్యార్థిని సాధనాల వేణు రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి తెలిపారు. ఇంటర్‌లో 80 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ ఎంపిక పరీక్ష నిర్వహిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ ఏడాదికి రూ.50 వేల చొప్పున మూడేళ్ల పాటు రూ1,50,000 స్కాలర్షిప్ అందజేస్తుందన్నారు. మొదటి సంవత్సరం స్కాలర్షిప్ రూ.50 వేలు ఆమె ఎకౌంట్‌లో జమ చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్యచౌదరి, అధ్యాపకులు గురువారం అభినందించారు.

కుష్టు వ్యాధిపై ఆందోళన వద్దు

ప్రజాశక్తి-గండేపల్లి

కుష్టు వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందనవసరం లేదని వైద్యాధికారిణి సౌమ్య అన్నారు. గురువారం కుష్టి వ్యాధి దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధిగ్రస్తులకు చెప్పులు, మెడికల్ కిట్లు, పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చలగళ్ల దొరబాబు, సర్పంచ్ రుత్తల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 26 మంది కుష్టువ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి వైద్యం సకాలంలో అందించే దిశగా వైద్యులు పని చేయడం ఆనందంగా ఉందన్నారు. వ్యాధిగ్రస్తులకు ఏ విధమైన ఆందోళన లేదని, వారికి ఏ విధమైన అవసరం వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి లేదా దగ్గర్లో ఉన్న ఎఎన్ఎం ఆశాలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ శర్మ, హెచ్ఎస్.చల్లారావ్ పాల్గొన్నారు.

పాటంశెట్టికి ముత్యాల పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కిర్లంపూడి మండలం బూరుగుపూడిలోని సూర్య చంద్ర నివాసంలో ఆయనను వైసిపి నాయకులు ముత్యాల శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో ముత్యం నాని, దున్న సురేష్, పల్లెల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

బాలలకు పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో బాలలకు గురువారం ఇన్నర్ వీల్ క్లబ్, న్యూ జెన్ క్వీన్స్ ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సభ్యులు బాలలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డి.నాగమణి, ఎం.విశాలక్షి, విజయలక్ష్మి, జయలక్ష్మి, ధనలక్ష్మి, విజయ, అన్నపూర్ణ, డి.లక్ష్మి, జయశ్రీ, అపూర్వ, డి.అనురాధ పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో పథకాలపై సమీక్ష

జిల్లాలోని పలుకేంద్రాల్లో గురువారం జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. అర్హులైన లబ్ధిధారులకు పలు ధ్రువపత్రాలు అందించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట రూరల్ వైసిపి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ మర్రిపాకలో జగతం ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపిడిఒ వసంతకుమార్, పైల శివరామకష్ణ, సతీష్ పాల్గొన్నారు. **తాళ్లరేవు** చిన్న వలసలలో గాడిమొగ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి అధ్యక్షతన సభలో ఎంపిడిఒ ఎం.అనుపమ, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కామాడి మాతరాజు, అంకాడి అంజి బాబు, వినకోటి రామకష్ణ విఆర్ఒ అర్జున్, పంచాయతీ కార్యదర్శి రమణ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** 2, 12వ వార్డుల్లో నగర చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, కౌన్సిలర్ అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, దళే కిషోర్, సామంతుల హైమావతి, జువ్వని వీర్రాజు, మసిరపు బుజ్జి, కె.రమణ, కమిషనర్ కెవి.కొండలరావు, మేనేజర్ శ్రీనివాసరావు, జెడి ఆనంద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **రౌతులపూడి** 2వ సచివాలయంలో ఎంపిడిం ఎం.గోవిందు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జి.రమణమ్మ, జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, సర్పంచ్ అర్జమ్మ, ఉప సర్పంచ్ భాస్కర్ బాబు పాల్గొన్నారు. **కాజులూరులో** జెడ్‌పిటిసి వనుం వెంకట సుబ్బారావు, సర్పంచ్ భాస్కరరావు, తహశీల్దారు సత్యనారాయణ, ఎంపిడిఒ రత్నరాజ్, ఎంపిటిసి సభ్యుడు మేడిశెట్టి శ్రీను, కృష్ణారెడ్డి, హేమాదేవి పాల్గొన్నారు. **పెద్దాపురం** పులిమేరులో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు, ఎంపిడిఒ అశోక్ కుమార్, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఎఎంసి వైస్ చైర్మన్ బండారు వీరబాబు, కంటే వీర రాఘవరావు, ఆవాల లక్ష్మీనారాయణ, నాగబోయిన రాజబాబు, బోనాసు గుర్రాజు, తుమ్మల అచ్యుతరామయ్య, పళ గంగారావు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి టిడిపి గ్యారంటీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళల ఆర్థిక అభివద్ధికి తోడ్పాటు అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాన్ని గురువారం స్థానిక 34వ డివిజన్ కనకదుర్గమ్మ ఆలయం సంతచెరువు సెంటర్ నుచి ఆయన ప్రారంభించారు. మహిళా నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోలో సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళల ఆర్థిక అభివద్ధికి అనేక సంక్షేమ పథకాలు అందించినట్టు తెలిపారు. నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి దోచుకున్నట్టు తెలిపారు. దీని కారణంగా మహిళలు ఆర్థిక అభివద్ధి కుదేలవుతోందన్నారు. టిడిపి భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి సంక్షేమ పథకాల ద్వారా తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారందరికీ ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పొంగా బుజ్జి, చిక్కాల సత్యవతి, కొల్లు కుమారి, మల్లిపూడి నాగ దీపిక, తుమ్మల సునీత, బంగారు సూర్యావతి, మీసాల సునీత, కొపనాతి నాగ కుమారి, వడిసెల దాలమ్మ, పొంగా సత్య, దేవు జయలక్ష్మి, వీరమరెడ్డి వెంకటలక్ష్మి, వల్లపు సౌజన్య, తిరిది ఎల్లయ్యమ్మ, పీర్ల లక్ష్మీ ప్రసన్న, కుడుపూడి వెంకటలక్ష్మి, రిక్కా లక్ష్మి, నల్లూరి తులసి, కోమటి మసేనమ్మ, వల్లపు చిన్నారి, జగదాంబ, చెక్కా సత్యవతి, అయినవిల్లి పద్మ, శ్యామల, 34 డివిజన్ నాయకులు ఆలీషా, నక్క సూరిబాబు, బచ్చు కష్ణ, ఆశీల సత్తిబాబు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు గురువారం 1, 2 సర్కిల్స్ పరిధిలోని 4వ వార్డులోని వెంకట్ నగర్ ప్రాంతంలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. ప్రజలు తడి పొడి- చెత్తను వేరువేరుగానే ఇవ్వాలని స్పష్టం చేశారు. సేకరించిన చెత్తను విభజించి హూపర్ టిప్పర్ వాహనాలలో తరలించాలని ఆదేశించారు. ఆ మేరకు చెత్తను సేకరించే ఏజెన్సీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జిలానీ పాల్గొన్నారు.

పలువురికి పితాని పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పిల్లి వీరనాగు కుటుంబాన్ని జనసేన పార్టీ పిఎసి సభ్యుడు పితాని బాలకృష్ణ గురువారం పరామర్శించారు. తాళ్లరేవు గ్రామానికి చెందిన గంజా సూరిబాబు సతీమణి లక్ష్మి అనారోగ్యంతో మరణించిన కారణంగా ఆమె భర్త సూరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబూరావు, ఎం.సత్య మణికంఠ, చిక్కం సత్తిబాబు, కుడిపూడి కృష్ణ, పంపన లక్ష్మణ రావు పాల్గొన్నారు.

లేజర్ గన్ షూటింగ్‌లో సంజన విజయం

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడికి చెందిన గాలి అఖిల సంజన ఇటీవల మహారాష్ట్రలోని అహ్మద్ నగర్‌లో జరిగిన లేజర్ గన్ షూటింగ్ పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సంజనను పలువురు అభినందించారు.

జెఎన్‌టియుకెలో మెగా ప్లాంటేషన్

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం ఎన్ఎస్ఎస్ సెల్, ఒన్ స్టెప్ టువార్డ్స్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ (కెఎస్పిఎల్) సహకారంతో ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్‌లో భాగంగా గోదావరి రీజనల్ క్లస్టర్ గ్రూప్ క్రింద మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో విసి జివిఆర్. ప్రసాదరాజు పాల్గొనగా కెఎస్ఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు రకాల మామిడి జాతికి చెందిన 200 మొక్కలు నాటారు.

నివేదన శాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానం కొండపైన స్వామి వారికి నిత్యం నైవేద్యాన్ని అందించే నూతన నివేదనశాల నిర్మాణ పనులకు దేవస్థానం అధికారులు గురువారం శంకుస్థాపన చేశారు. గురువారం కొండపైన తుని పట్టణానికి చెందిన చక్క శ్రీరామ్మూర్తి సహకారంతో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పనులను దేవస్థానం చైర్మన్ ఐవి.రోహిత్, ఇఒ ఎస్.ఆజాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు, ఇఇ నరసింహారెడ్డి, ఇఒ సిసి వాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అధికారపక్షం వాళ్లనేమైనా విమర్శించారా... ఇడి వాళ్లొచ్చారు..!!

ఎసిఎం కోడింగ్ పోటీల నిర్వహణకు చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

విద్యార్థులకు ప్రాంతీయ స్థాయిలో ఎసిఎం కోడింగ్ పోటీలను నిర్వహించడానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు జెఎన్‌టియుకె విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు సూచించారు. జెఎన్‌టియుకె ప్రాంగణంలోని సెనేట్ హాల్లో సిఎస్ఇ విభాగం నుంచి అసోసియేషన్ ఆఫ్ కంప్యూటింగ్ మెషినరీ (ఎసిఎం) స్టూడెంట్ ఛాప్టర్‌ను గురువారం విసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ద్వారా అభివద్ధి చెందుతున్న సాంకేతికతల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు ప్రాంతీయ స్థాయిలో ఎసిఎం కోడింగ్ పోటీలను నిర్వహించడానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. విద్యాపరమైన, పరిశ్రమలకు అనుసంధానంగా ఎసిఎం టెక్నికల్ ప్రొఫెషనల్స్ కమ్యూనిటీ నెట్వర్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ సెక్యూరిటీలో అభివద్ధి చెందుతున్న సాంకేతికతలపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. డిజైన్ థింకింగ్, నూతన ఆవిష్కరణలపై ఆసక్తి కనబర్చాలన్నారు. కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా అనలిటిక్స్‌కు చెందిన ఆధునికత సాంకేతికతలను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.యేసురత్నం, యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ కె.మీరాసాహెబ్, ఒ.శ్రీనివాసరావు, డాక్టర్ కరుణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆర్ఎంపి వైద్యం పేరుతో చోరీలు

ప్రజాశక్తి-కాకినాడ క్రైం

దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకొని వారికి అవసరమైన మందులు ఇస్తానని చెప్పి వారి ఒంటి మీద బంగారు వస్తువులు దొంగిలించి పారిపోతే ఒక ఆర్ఎంపిని పెదపూడి పోలీసులు పట్టుకున్నారు. దీనికి ఎస్పి ఎస్.సతీష్ కుమార్ కాకినాడలోని తన కార్యాలయంలో గురువారం వివరాలు వెల్లడించారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంకు చెందిన గంధవరపు విశ్వనాథం ఆర్ఎంపి వైద్యునిగా చెప్పుకుంటూ వివిధ గ్రామాల్లో ఉన్న వృద్ధులను లక్ష్యం చేసుకుంటున్నాడు. ఒంటిపై ఉన్న బంగారు వస్తువులు తీసి పక్కన పెట్టాలని అలా పెట్టకపోతే ఇంజెక్షన్ ఇన్ఫెక్షన్ వస్తుందంటూ మాయమాటలు చెప్పి బంగారు వస్తువులను దొంగిలించుకోవడం అలవాటుగా చేసుకున్నాడన్నారు. ఎస్.ఐ.పి.వాసు బృందం అతడిని అరెస్టు చేసి 164 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా అదనపు ఎస్పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు (పిఠాపురం)

గొల్లప్రోలులో రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ ఆధ్వర్యంలో గురువారం సివిల్ సప్లయి, లీగల్ మెట్రాలజీ అధికారులు పలు షాపులను తనిఖీ చేశారు. వెంకటనాగలక్ష్మి ట్రేడర్స్‌లో రెండు కేసులు, శ్రీ సాయి శివ కష్ట జనరల్ స్టోర్‌లో లీగల్ మెట్రాలజీ అధికారులు ఒక కేసు, శ్రీ లక్ష్మి గణపతి ఆయిల్ జనరల్ స్టోర్‌లో సివిల్ సప్లయిస్ షాపు యజమానిపై 6 ఎ కేసు నమోదు చేసి రూ 2,11,750 విలువైన పప్పు ధాన్యాలను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ విజయ కుమార్, కానిస్టేబుళ్లు లోవ కుమార్,లోవరాజు పాల్గొన్నారు.

తోట నరసింహంతో చర్చకు సిద్ధం

ప్రజాశక్తి-జగ్గంపేట

ఆత్మీయ సమావేశాల పేరుతో ఎంఎల్ఎ చంటిబాబును విమర్శిస్తున్న మాజీ మంత్రి తోట నరసింహంతో చర్చకు సిద్ధమేనని జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జి.సుబ్బారావు ప్రకటించారు. వైసిపి నాయకులతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పార్టీ క్రమశిక్షణ, ఎంఎల్ఎ చంటిబాబును విమర్శించడం సరికాదన్నారు. పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి ముందుకు ఈ విషయాన్ని తీసుకెళ్ళామన్నారు. గోకవరం మండలంలోని కామరాజుపేటలో ఆత్మీయ సమావేశం పేరుతో ఎంఎల్ఎ చంటిబాబును, తనను కూడా విమర్శించారన్నారు. పార్టీకి నష్టం కలిగించే సభలను పెట్టుకొని ఆయన మందలించారు. ముఖాముఖి చర్చకు సిద్ధమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, గండేపల్లి ఎంపిపి చలగళ్ల దొరబాబు, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ బాబి, గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, కుంచే జాస్తి వసంత్, రాజా, కందుల చిట్టిబాబు, ముమ్మన్న సోమరాజు, రాష్ట్ర సీడ్స్ కోఆర్డినేటర్ అప్పారావు, లక్ష్మణ దొర, ఒంటిపల్లి రామన్న దొర పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఉధృతంగా గౌతమీ గోదావరి

ప్రజాశక్తి - యానాం

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా యానాం గౌతమి గోదావరి నది బాలయోగి వారధి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో యానాం అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ప్రాంతీయ పరిపాలనాధికారి అర్.మునిస్వామి గురువారం గోదావరి నది తీరాన్ని పరిశీలించారు. అధికారులు, లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

8న యోగా శిక్షకులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - యానాం

యానాం రీజినల్, స్టేట్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో యోగా శిక్షకుల నియామకానికి ఆగస్టు ఎనిమిదో తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మిషన్ డైరెక్టర్ జి.శ్రీరాములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలు యానాంలో నిర్వహిస్తారన్నారు వివరాలకు health.py.gov.inలో చూడాలన్నారు.

తోటి డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - యానాం

యానాం టాక్సీ స్టాండ్‌లో డ్రైవర్ సొర్రా నాగ గాయపడడంతో తోటి డ్రైవర్లు రూ.15 వేల విరాళాలు సేకరించి సాయం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, సిఐటియు కన్వీనర్ కుంచే సత్యనారాయణ డ్రైవర్లను అభినందించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందకపోయినా సాటి డ్రైవర్‌ను ఆదుకోవడంలో డ్రైవర్లు ముందుకు రావడం సంతోషమన్నారు.

ఎంఎల్ఎ అశోక్‌కు ఆర్ఎఓ పరామర్శ

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి పరామర్శించారు. గురువారం స్థానిక గోపాల్ నగర్‌లోని ఎంఎల్ఎ నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఏజెంట్స్, అధికారులను నియమించాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నేటి నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు ఇంటింటికీ ఓటర్ సర్వే చేపడతామని, వార్డులో ఉన్న రాజకీయ పార్టీ నాయకులు తమ బూత్ లెవెల్ ఏజెంట్ అధికారులను నియమించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ రావూరి మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ ఐడి పొందే అవకాశం కల్పించేందుకు ఈ సర్వేను చేపడుతున్నామన్నారు. చనిపోయిన వారిని తొలగించటం కూడా ఉంటుందన్నారు. ఎవరికి కొత్త ఓటు రావాలి, మార్పులు చేర్పులు ఇతర అంశాలతో సర్వే ప్రారంభించినట్లు చెప్పారు. ఎటువంటి తప్పులకూ లోను కాకుండా అన్ని రాజకీయ పార్టీ నాయకులు అందరూ ఏజెంట్లను నియమించుకుంటే బాగుంటుందన్నారు. సర్వే సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

మాచరలో గడప గడపకూ..

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలంలోని మాచరలో గురువారం గురువారం గడప..గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, గ్రామ వైసిపి నాయకులతో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి తదితరులు, పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు

ప్రజాశక్తి-పెదపూడి

వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సచివాలయం కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని కాకినాడ డిఎల్‌పిఒ టి.అన్నామణి అన్నారు. పెదపూడి సచివాలయాన్ని ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. అంతకు ముందు గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు మరింత మెరుగుపర్చాలన్నారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని దీంతో అంటువ్యాధులు ప్రబలి అవకాశ ఉందన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది. సచివాలయం సిబ్బంది గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగీ, వైరల్ జ్వరాలు సోకకుండా ముందుగానే తగిన చర్యలు చేపట్టాలన్నారు. మురుగు గుంటల్లో బ్లీచింగ్ చల్లించాలన్నారు. తాగునీరు క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి నిబంధనల ప్రకారం అందించాన్నారు. సచివాలయం సేవలను ప్రజలకు అందుబాటులో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మన్యం శ్రీనివాసు చౌదరి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బాలాత్రిపుర సందరి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్



సమావేశంలో చర్చిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామారావు

పట్టణ పరిధిలో పెండింగ్‌లో ఉన్న టిడ్కో లబ్ధిదారులకు రుణాలును బ్యాంకర్లు సత్వరమే మంజూరు చేయాలని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పరిధిలో ఎన్న పలు బ్యాంకుల మేనేజర్లతో టిడ్కో లబ్ధిదారుల రుణాల మంజూరు పెండింగ్ అంశంపై చర్చించారు. పెండింగ్ రుణాలును సత్వరమే మంజూరు చేయాలని కమిషనర్ కోరారు. మృతులు, సిబిల్ ప్రాబ్లమ్స్, అధిక వయస్సు వారి సమస్యలను మున్సిపాల్టీ ఆధ్వర్యంలో సతర్వమే పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు. రుణాలు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రుణాలు మంజూరు చేయాలని కమిషనర్ రామారావు సూచించారు. ఈ సమావేశంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పి.సుజాత, సిఒలు పి.ప్రసాద్, నర్గీస్ పాల్గొన్నారు.

విఆర్ఎలకు డిఎతో కూడిన వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

విఆర్ఎలకు డిఎతో కూడిన వేతనం చెల్లించాలని కోరుతూ ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సభ్యులు ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రతిపాడు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్ల నిండిన విఆర్ఎలను విఆర్ఒలుగా నియమించాలని, మరణించిన విఆర్ఎల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, విఆర్ఎలకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉమ్మిడి వెంకట్రావు, జనసేన నాయకులు నల్లల రామకృష్ణ, శేషారావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి రామకృష్ణ, ఎం.సత్తిబాబు, వి.దాసు, ఎం.గంగరాజు, బి.తాతబ్బాయి, శోభ, కుమారి తదితరులున్నారు.

లయన్స్ ఆధ్వర్యాన సామాజిక సేవలు

ప్రజాశక్తి-అన్నవరం



ప్రమాణ స్వీకారం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేటి సమాజంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పలు సామాజిక సేవా కార్యక్రమాలకు అన్నవరం సత్యదేవ లయన్స్ క్లబ్ దోహదపడుతుందని శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు అన్నారు. గురువారం అన్నవరంలో సత్యదేవ లైన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపిపి రాజబాబు, లయన్స్ రీజనల్ చైర్మన్ పర్వత జానకి రాజబాబు మాట్లాడారు. ముందుగా క్లబ్బు నూతన అధ్యక్షునిగా పసగడుగుల నానాజీ, కార్యదర్శిగా పంచాది గుర్రాజు, కోశాధికారిగా కాలి బోయిన సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దొంకాడ గిరి పంచాది సునీత గుర్రాజు, రమేష్‌బాబు, ఎం.అర్జున్‌రావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 420/2021

Between:

State Bank of India, Venktat Nager Branch, Through its RASMECC & SARC, Rep. by its Asst. General Manager, Kakinada. -వాది

AND

1) Ketineedi Sai Atchut
2) Ketineedi Vijaya Ramayya

-ప్రతివాద్లు

1) Sri. Ketineedi Sai Atchut, S/o. Vijayaramayya, aged 26 years, Employee, D.No. 70-3-30A, Friends Colony, Ramanayyapeta, Kakinada

2) Sri. Ketineedi Vijaya Ramayya, S/o. Satti Raju, aged 64 years, Retd. Employee, D.No. 70-3-30A, Friends Colony, Ramanayyapeta, Kakinada

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **28-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.వి.ఎస్.రమణమూర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9848502492

రోడ్డుపై వర్షపు నీటితో అవస్థలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు పంచాయతీ చెరువుగట్టు సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మెయిన్ రోడ్‌పై వర్షం నీరు పోయేందుకు పంచాయతీ సిబ్బంది కచ్చ డ్రైన్ ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది ఎటువంటి కచ్చా డ్రైన్ నిర్మించక పోవడంతో మెయిన్ రోడ్డు పైనే వర్షపు నీరు నిలిచిపోతోంది. దీనికి తోడు ఆ ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్, గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటికి చెందిన ఇసుక, ఇటుక, కంకర వంటి మెటీరియల్ రోడ్డుపైనే వేశారు. దీంతో బయటికి వెళ్లే దారి లేక మెయిన్ రోడ్డుపై నిలిచిపోయింది.

ఎంబిబిఎస్ సీట్లపై ఉత్తర్వులు తగవు

ప్రజాశక్తి-కాకినాడ

అదనపు ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 50 శాతం ఎంబిబిఎస్ సీట్లకు సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా కేటాయింపులు చేపట్టడం మంచి పద్ధతి కాదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. మూడు కేటగిరీల్లో రూ.15 లక్షలు, రూ.12 లక్షలు, రూ.20 లక్షలు వసూలు చేయాలని ఆరోగ్యశాఖ ఉత్తర్వులు విడుదల చేయడం ప్రభుత్వ విధానాలకు మంచి పరిణామం కాదన్నారు. తెలంగాణలో ఇటువంట విధానం లేదన్నారు.

పదవ తరగతి మార్క్ లిస్ట్ పడిపోయినది

అల్లం వీర్రాజు అను నా యొక్క బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషనల్ పదవ తరగతి మార్క్ లిస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా కేశవరం బస్టాండ్‌లో బ్యాగ్‌తో పాటు టెన్త్ మార్క్ లిస్టు పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు. **టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ రిజిస్టర్ రోల్ నెంబర్: 0104509, 08-06-1995.**

నా అడ్రస్:
అల్లం వీర్రాజు, తండ్రి: రాముడు
డోర్ నెంబర్: 6-13, పంచాయతి వీధి,
డి.కేశవరం, మండపేట మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఆంధ్రప్రదేశ్, సెల్: 8341901485

దస్తావేజు పడిపోయినది

నేను చిందాడ సజీవిమెటిల్డ, W/o. ఎమ్.ఎల్.కె.కుమార్ అను నేను ది. 04-07-2003 సం॥రం తేదీన మా తల్లి గారైన చిందాడ కమలరత్నం గారికి చెందిన ది. 14-08-1980 ఒరిజినల్ క్రయ **దస్తావేజు నెం. 2100/1980** మరియు దీనికి చెందిన 1968 మా తల్లి గారికి అమ్మినవారు వ్రాసుకున్న వాటాల జాబితా (లింకు డాక్యుమెంటు) కవరులో పెట్టుకొని పిఠాపురం నుండి కాకినాడ నా భర్త గారి మోటారు సైకిల్‌పై వెళ్ళుచుండగా పిఠాపురం గవర్నమెంటు హాస్పటల్ దగ్గరకు వచ్చు సరికి చూచుకొనగా సదరు కవరు దారిలో ఎక్కడో జారిపడిపోయినది. చుట్టుప్రక్కలా ఎంత వెదికిననూ కనిపించలేదు. కావున దస్తావేజులు దొరికిన వారు ఈక్రింది చిరునామాకు అందజేయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు: **చిందాడ సజీవి మెటిల్డ**
W/o. ఎమ్.ఎల్.కె.కుమార్
డో.నెం. 2-2-37/2రు, తారకరామా నగర్
పిఠాపురం - 533 450
సెల్: 9493413758

వ్యాసరచన పోటీల్లో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ రక్తదానం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డిగ్రీ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. బిఎ మొదటి సంవత్సరం చదువుతున్న పిల్లి రాధిక, కోరుకొండ శాంతి, మహ్మద్ ఖదీర్ ముల్లా, ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ కె.సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ డా.టికెవి.శ్రీనివాసరావు విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ విభాగపతి డా. జె నెహ్రూ నాయక్, వైస్ ప్రిన్సిపల్ ఆనందరావు, లైబ్రేరియన్ వెంకన్న, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధికి కృషి చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆధ్యాత్మిక సేవా భావనతో పాలక మండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. తిరుపతి శ్రీ వృంగార వల్లభ స్వామి ఆలయ నూతన పాలక మండలిసభ్యుల ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. నూతన చైర్మన్‌గా కర్రి వెంకట జగదీశ్వరరావు, పాలకమండలి సభ్యులుగా కుంచే వెంకటరమణ, రాకుర్తి కుమారి, అమలదాసు లక్ష్మి, అడబాల జగ్గారావు, అడపా శివ, పుల్లేటి కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణచార్యులుతో ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి, కంటే వీరరాఘవరావు, గోపు మురళి, జెడ్‌పిటిసి కుంచే బుచ్చిరాజు, ఆవాల లక్ష్మీనారాయణ, కనపర్తి సీమ దొర, ఒబిలిశెట్టి అబ్బాయి, వినుకొండ వీర విష్ణు చక్రం, శైల గణేష్, బర్రే రామ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైసిపి ప్రభుత్వానికే సాధ్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించే పాలన వైసిపి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు అన్నారు. గురువారం స్థానిక 4వ సచివాలయం పరిధిలోని 6, 7 వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు వైసిపి సంక్షేమ పాలనపై వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఎఎంసి వైస్ చైర్మన్ బండారు వీరబాబు,కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, కాపుగంటి సౌందర్య లక్ష్మి, టిపిఒ ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నారుమడుల్లో నీటిని తొలగించాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నారు మళ్ళు ముంపునకు గురవుతున్నాయని, రైతులంతా వర్షం తగ్గిన వెంటనే పొలంలో నీటిని తొలగించి ఆరుదల పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పేర్కొన్నారు. గురువారంపాలగుమ్మి,నల్లమిల్లి గ్రామాల్లో ఆర్‌బికెలను సందర్శించి రిజిస్టర్లు, కియోస్కు, కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌బికెలను పరిశీలించారు. పాలగుమ్మి లో వరి చేలు పరిశీలించి ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు సూచనలు చేశారు.నల్లమిల్లి లో నారు మడులను పరిశీలించి అధిక వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో జరుగు నష్టం గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. జిల్లాలోని రైతులందరూ జాగ్రత్తలు పాటించి తమ పంటలను రక్షించుకోవాలని జిల్లా తెలియజేశారు. కార్యక్రమంలో అమలాపురం సహాయ వ్యవసాయ సంచా లకులు ఎంఎ షంషి, మండల వ్యవసాయ అధికారి కె.ధర్మ ప్రసాద్, ఎఇఒ, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం డివిజన్ పరిధి లోగల ఈదరపల్లి 33/11 కెవి స్టేషన్, బాలయోగి ఘాట్ 33/11 కెవి సబ్ స్టేషన్, లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారము ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని డిఇ ఎమ్.రవికుమార్ గురువారం తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో గల ఆర్‌టిసి రోడ్డు, నారాయణపేట కె.అగ్రహారం, హైస్కూల్ రోడ్, సూర్యనగర్, భూపయ్య అగ్రహారం, కాలేజీ రోడ్ ముమ్మిడివరం గేట్ గవర్నమెంట్ హాస్పిటల్ విద్యుత్ నగర్, సావరం, ఆర్డీవో ఆఫీస్ రోడ్, నల్లవంతెన, కలెక్టర్ ఆఫీస్ జనుపల్లి, ఎ.వేమవరం, మాగం, నేదునూరు, ఈదరపల్లి, ఇందుపల్లి, బండారులంక ప్రాంతాలలో విద్యుత్ కు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. **అయినవిల్లి** మండలంలో అయినవిల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల అయినవిల్లి, ముక్తేశ్వరం, మూలపాలెం, కె.జగన్నాధపురం విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు ట్రాన్స్ ఫార్మర్ మరియు ఎబి స్విచ్‌ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని గురువారం మండల విద్యుత్‌శాఖాధికారి వి.శ్రీనివాసరావు తెలిపారు

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అర్హులకు ధృవపత్రాలు అందజేశారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 99శాతం మంది అర్హులైనలబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలుచేరాయన్నారు.కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, తహశీల్దార్ తేజేశ్వరరావు, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని పి గన్నవరం నియోజకవర్గ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. గురువారం తొత్తరమూడీ గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ వార జయ సావిత్రి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిడిఒ వెంకటాచార్యులు, డిటి అశోక్, వైస్ ఎంపిపి బి.చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనతో భవిష్యత్తుకు బాటలు

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రణాళిక బద్ధంగా ఉత్తమ బోధనతో కూడిన పాఠాలు నేర్పుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఇంఛార్జి డివైఇఒ, స్థానిక 1వ మండల విద్యశాఖ అధికారి పి.షాలెంరాజు అన్నారు. గురువారం ఆయన సాధారణ తనిఖీల్లో భాగంగా మండల పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా ఎండిఎంలో నాణ్యతలను, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచేలా తన వంతు కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మండపేట

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా దిశ డిఎస్‌పి మురళీమోహన్ అన్నారు. గురువారం మండలంలోని ద్వారపూడి జెడ్‌పి బాలిక ఉన్నత పాఠశాలలో దిశ చట్టం, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. పలువురు మాట్లాడుతూ గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, చైల్డ్ ఫోర్నోగ్రఫీ, ఈవ్ టీజింగ్, మహిళా చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తులా శేషారావు, రూరల్ ఎస్ఐ శివకష్ణ, గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్ఎం, టీచర్స్ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ పోటీలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం కత్తివెంటి పేర్రా జు పంతులు ప్రభుత్వ జూతీయ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 21 నుంచి ఎనిమిదవ సబ్ జూనియర్స్ బాస్కెట్ బాల్ అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు గన్నమనేని చక్రవర్తి గురువారం తెలియజేశారు ఈ పోటీలు గన్నమని భానుమతి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగే ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా 12 బాలుర,9 బాలికల జట్లు వస్తాయని రాష్ట్ర బాస్కెట్బాల్ ప్రధాన కార్యదర్శి చక్రవర్తి తెలిపారు రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలలో ఎంపికైన బాల బాలికల జట్లు ఆగస్టు రెండో తేదీ నుంచి పాండిచ్చేరిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

విద్యార్థుల పారిశ్రామిక పర్యటన

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల మూడవ సంవత్సరం బి టెక్ ఇసిఇ, విద్యార్థులు గురువారం పారిశ్రామిక పర్యటన చేశారు.. ఈ పర్యటన లో భాగముగా కళాశాల విద్యార్థులు అగపంపూడి విశాఖ జిల్లాలో పలు పలు ఫ్యాక్టరీలను సందర్శించారు. ఈ పర్యటన అనంతరం కళాశాల లో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్‌విఎస్ .పరమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్జన దశలో ప్రతి విద్యార్థి ప్రత్యక్ష పరిశీలన విషయ జ్ఞానాన్ని ఆకళింపు చేసుకొనుట ద్వారా నూతన ఆవిష్కరణలకు నాంది ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్ మరియు రమేష్ రాజు , ఇసిఇ విభాగపతి డాక్టర్ ఎస్ఎస్.శరవణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా డోర్ టు డోర్ ఓటర్ సర్వే

ప్రజాశక్తి-పిఠాపురం

ఓటర్ల సర్వేలో భాగంగా బిఎల్ఒలు సమిష్టిగా ఓటరు జాబితాపై సమగ్ర సర్వే చేయాలని పిఠాపురం నియోజవర్గ ఎన్నికల అధికారి, కూడా చైర్మన్ కె.సుబ్బారావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పిఠాపురం, గొల్లప్రోలు పరిధిలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకు డోర్ టు డోర్ ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే నిర్వహించాలన్నారు. ప్రధాన పార్టీల నుంచి బిఎల్ఎలు ప్రభుత్వ నుండి బిఎల్వోలు సర్వే పూర్తి చేయాలని పార్టీ నాయకులను కోరారు. పిఠాపురం పట్టణంలో అగ్రహారం మండలంలో చిత్రాడ ఒకే డోర్ నెంబర్‌తో 100 పైబడి ఓట్లు ఉన్నాయని అవి తమ దృష్టికి వచ్చాయని అయితే అక్కడ ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్న వారు ఉండడం చేత ఒకే డోర్ నెంబర్ తో అన్ని ఓట్లు ఉన్నాయని కలెక్టర్ అనుమతితో తాత్కాలిక డోర్ నెంబర్లు వేసి ఆధార్, ఓట్లు అడ్రస్సులు డోర్ నెంబర్లు మార్పు చేస్తామన్నారు. సమావేశంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ సత్య నారాయణ, పిఠాపురం తహశీల్దార్ పితాని త్రినాధ రావు, గొల్లప్రోలు తహశీల్దార్, కాంగ్రెస్ పార్టీ నుండి మేడిది శ్రీనివాసరావు, వైసిపి నుండి బొజ్జ దొరబాబు, టిడిపి నుండి అల్లుమల్లు విజయకుమార్, సిపిఐ నుండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి డోర్ టు డోర్ సర్వే

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం మండలంలో జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని తహశీల్దార్ చిన్నబాబు తెలిపారు. ఈ సర్వేలో ఆయా గ్రామాల బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులతో పాటు నూతన ఓటర్లను చేర్పించడంతో పాటు ఓట్లను తొలగిస్తారని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు.

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు
వారి దివ్య సముఖమునకు,
అమలాపురం

EP No.144/2018

Between:

M/s.శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ...Dhr

And

నల్లా శ్రీనువాసరావు and another ...JDR's

J.D.R-1:
నల్లా శ్రీనువాసరావు,
S/o.వెంకటరాజు, ఇండియన్,
వయస్సు: 44 సం॥లు, బిజినెస్,
డోర్ నెం.4-56, గున్నేపల్లి,
ముమ్మిడివరం మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు EPలో EP No.144/2018 Jdr 1 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ అమలు జరిగియుండలేదు. శ్రీకోర్టు వారి ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రకటన ద్వారా Jdr 1 అయిన మీకు తెలియపరుచుచున్నాము. **వాయిదా: 27-07-2023**వ తేదీన మీరు స్వయంగా గాని మీ ప్లీడరు గారు ద్వారా గాని వచ్చి 10.30 ని॥లకు శ్రీకోర్టు లో హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరచు కోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 27-07-2023
సమయం: 10-30 ని॥లకు

K. మల్లపరాజు,
K. శ్రీరామ్,
అడ్వకేట్స్, అమలాపురం

అమలాపురం
ది.20-07-2023

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: KAKINADA

S.O.P. 7/2023

Between:

Smt. Chatrucharla Vani Venkata Lakshmi ...Petitioner

And:

1) The Commissioner, Special Enforcement Bureau, Mangalagiri, Guntur District-522502.
2)The Assistant Commissioner, Special Enforcement Bureau, D.No.31-16B-101/2, Plot No.68, Santhi Nagar, Kakinada, East Godavari, Andhra Pradesh-533003.
3)The Assistant Enforcement Superintendent, Special Enforcement Bureau, Amalapuram, East Godavari District, Andhra Pradesh-533201.
4)The District Collector and Magistrate, Collector Office, East Godavari District, Kakinada-533001.
5)The District Collector & Magistrate, Collectorate Building, Maharanipeta, Visakhapatnam-530002.
6) The Tahasildar, Mandal Revenue Office, Devipatnam Mandal, East Godavari District-533339.
7)Smt. Ch. Mangadevi, W/o. Ch. Balavardhiraju, D.No.1-107, Main Road, Indukuru Village, Devipatnam Mandal, East Godavari District-533286 ...Respondents

The petitioner herein above have filed succession proceedings before the Hon'ble Principal Senior Civil Judge Court, Kakinada seeking succession certificate in respect of amounts mentioned in the schedule therein and the same is pending for adjudication. Anyone having any objection to the same may appear before the Hon'ble Principal Senior Civil Judge Court, Kakinada on **04-08-2023** at **10:30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in their absence and the Hon'ble Court will proceed further in accordance with law.

(By Order of the Hon'ble Court)

Mallipudi Syambabu, Advocate
8-55-3, GF-1, Sai Arcade,
Chinnawaltair, Visakhapatnam.

దస్తావేజులు పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, బుక్కావారి వీధి, డో.నెం. 9-9-9/11 కాపురస్తులైన డా॥ మోర రమాదేవి, W/o. బొమ్మారెడ్డి రత్తారెడ్డి అను నేను 10-7-2023వ తేదీన తాడేపల్లిగూడెం నుండి పిట్ల వేమవరం బంధువులు ఇంటికి మోటారు సైకిల్‌పై వెళుతుండగా మధ్య దారి పెరవలిలో చూసుకొనగా లేవు. దస్తావేజులు పడిపోయినవి. **దస్తావేజు నెం. 3903/1989** గల ఒరిజినల్ దస్తావేజులు పడిపోయాయి. కావున దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

డా॥ మోర రమాదేవి
W/o. బొమ్మారెడ్డి రత్తారెడ్డి
బుక్కావారి వీధి, గొల్లగూడెం సెంటర్
తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా
సెల్: 94405 94083

ప్రకటన

నా క్లయింటున్నూ, అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, అనకాపల్లి పట్టణ కాపురస్తులు **గరికపాటి అప్పారావు గారి కుమారుడు గరికపాటి వెంకట సత్యనారాయణమూర్తి గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యీ పేపరు ప్రకటన యివ్వబడినది.

శ్రీమతి కరుటూరి సీతామహాలక్ష్మి, W/o. లేటు రాజారావు, వాడపల్లి, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా వారు నా క్లయింటుకు యీక్రింది షెడ్యూలు దాఖలా భూమిని అమ్ముటకు దివి. **18-10-2020**న ఒక అగ్రిమెంటు వ్రాయించి యిచ్చినారు. దరిమిలా నా క్లయింటు సదరు **సీతామహాలక్ష్మి** గార్కి క్రియ దస్తావేజు నా క్లయింటు పేరున వ్రాయించి రిజిష్ట్రీ చేయించి యివ్వమని ఎన్ని పర్యాయములు అడిగిననూ, దస్తావేజు వ్రాయించి యివ్వకుండా కాలయాపన చేస్తూ, నా క్లయింటును మోసగించాలనే దురుద్దేశ్యంతో తన కుమార్తె అయిన **శ్రీమతి తమ్మిరెడ్డి విజయలక్ష్మి** పేరున లాలూచీగా క్రియ దస్తావేజు వ్రాయించినారు. అందుపై నా క్లయింటు **కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో** పై యిరువురిపై **O.S. 155/2023** అగ్రిమెంటు దావా దాఖలు చేసినారు. సదరు దావాతో పాటు షెడ్యూలు ఆస్తిని ఎవరికి అన్యాక్రాంతం చేయకుండా టెంపరరీ ఇంజంక్షన్ యిప్పించమని **I.A. 374/2023** పిటీషను దాఖలు చేసినారు. సదరు దావా పిటీషను పై కోర్టులో పెండింగులో ఉన్నవి. సదరు **సీతామహాలక్ష్మి, విజయలక్ష్మి** లు షెడ్యూలు దాఖలా ఆస్తులను ఇతరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లు నా క్లయింటుకు తెలియ వచ్చినది. ఎవరైనా సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని పై ఇరువురి నుండి కొనుగోలు చేసిన, సదరు కొనుగోలు దస్తావేజు నా క్లయింటును బైండు చేయవని, కాబట్టి ఎవరైనా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయవద్దని, నా క్లయింటు తరపున యీ పేపరు ప్రకటన యివ్వబడినది. ఎవరైనా ఇతరులు ఈక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేసిన ఎడల వారిపై నా క్లయింటు చట్టపరంగా చర్యలు తీసుకొనునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూ॥గో॥జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబు రిజిష్ట్రీలో చేరిన వాడపల్లి గ్రామపంచాయతీలో గల పూరా య. 1.19 సెంట్లులో తూర్పువైపు య. 0.59 1/2ట్లు (R.S. No. 118/2) జిరాయితీ మెరక భూమికి హద్దులు.

తూర్పు: కరుటూరి రాజారావు గారి భూమి.
దక్షిణం: కరుటూరి రాజారావు గారి భూమి.
పడమర: గరగ సోమరాజు గారి భూమి.
ఉత్తరం: పుంత

యీ హద్దుల మధ్య య. 0.59 1/2ట్లు జిరాయితీ మెరక భూమి సమస్త యీజిమెంటు హక్కులతో సహా.

కొవ్వూరు
20-7-2023

కె.వి.వి.హరిమోహన్
అడ్వకేట్, కొవ్వూరు